# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 166
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
మార్చి 28, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## సభ సక్సెస్ చేయాలి



8లో..

- ఓరుగల్లులో లక్షలాది మందితో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు
- ఏప్రిల్ 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో బహిరంగ సభ





## నాడు - నేడు

రోజు రోజుకు ఎండలు తీవ్రం అవుతున్నాయి. దీంతో వాగులు, నదులు ఎడారిని తలపిస్తున్నాయి. మండలంలోని పీవీ నగర్ సమీపంలోని మానేరు నదిపై ఉన్న చెక్ డ్యాం వద్ద నీరు జనవరి నెల ప్రారంభంలో నిండు కుండలా ఉండగా నేడు చుక్క నీరు లేక వెల వెల బోతోంది. ఈ దృశ్యాలు ఎండ తీవ్రత కు అద్దం పడుతున్నాయి.

– వరంగల్ వాయిస్, మల్హార్



8లో..

## సివిల్ మ్యాటర్ లో సీఐ

- ప్రజాపాలనలో బాధితులపైనే కేసులు
- మహిళ అని కూడా చూడకుండా వేధింపులు
- రౌడీ షీట్ తెరుస్తామంటూ బెదిరింపులు
- కోర్టు ఆదేశాలు బుట్టదాఖలు
- కాపాడాలంటూ 100కు డయల్ చేస్తే ఉల్టా కేసులు పెట్టిన పోలీసులు



2లో..

## ఒకే దేశం.. ఒకే ఎన్నిక

- అదే బీజేపీ దృష్టికోణం
- ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



# సొసైటీ పెద్దలే.. కబ్జాకోర్లు

- ఎస్సార్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో అక్రమాలు
- సభ్యుల ప్లాట్లు కాజేసేందుకు కుట్ర
- ఓనర్ కు తెలియకుండానే విక్రయం
- కమిటీపై పోలీసులు, సహకార శాఖకు ఫిర్యాదు
- సొసైటీ సభ్యుల నిర్ణయం మేరకు కొత్త కమిటీ ఏర్పాటు
- ఏప్రిల్ 20న సర్వసభ్య సమావేశం

వివరాలు 2లో..

సొసైటీ సభ్యులకు అండగా ఉండాల్సిన కమిటీ పెద్దలే కబ్జాకోర్ల అవతారం ఎత్తారు. సభ్యుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని వారి పేరున ఉన్న ప్లాట్లను కాజేసేందుకు స్కెచ్ వేశారు. డెవలప్ మెంట్ పేరుతో కొందరినుంచి జీపీఏ తీసుకొని ఓనర్ కు తెలియకుండానే అడ్డగోలుగా అమ్మకాలు చేశారు. ఈ తతంగమంతా TMC/WGL/DCO/2019/141, తేది 26-09-2019న రిజిస్టరైన ఎస్సార్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, కోమటిపల్లిలో చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న మిగతా సభ్యులు అప్రమత్తమయ్యారు. సొసైటీ అధ్యక్షుడు, కార్యదర్శితో పాటు కమిటీ సభ్యుడిపై పోలీసులకు, సహకార శాఖకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. సొసైటీ సభ్యులంతా అత్యవసర సమావేశం నిర్వహించి తాత్కాలికంగా కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోలాడి రంగారావు, ప్రధాన కార్యదర్శిగా వేముల అనంత రెడ్డి, ఉపాధ్యక్షుడిగా డి.సంజీవయ్య నియమితులయ్యారు. వీరి సమక్షంలో ఏప్రిల్ 20న ఉదయం 10.30 గంటలకు పోతూరి ప్రతాప్ రెడ్డి, ఇంటి నెంబర్ 1-7-492, రెవెన్యూ కాలనీ, సుబేదారిలో సొసైటీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మొత్తం 75 మంది సభ్యుల సలహాలు, సూచనలతో ముందుకు సాగేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. - వరంగల్ వాయిస్ ప్రతినిధి

# సొసైటీ పెద్దలే.. కబ్జా కోర్లు



- ఎస్సార్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో అక్రమాలు
- సభ్యుల ప్లాట్లు కాజేసేందుకు కుట్ర
- ఓనర్ కు తెలియకుండానే విక్రయం
- కమిటీపై పోలీసులు, సహకార శాఖకు ఫిర్యాదు
- సొసైటీ సభ్యుల నిర్ణయం మేరకు కొత్త కమిటీ ఏర్పాటు
- ఏప్రిల్ 20న సర్వసభ్య సమావేశం
- సభ్యులంతా హాజరు కావాలంటూ పిలుపు

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండం కోమటిపల్లి గ్రామ శివారు భీమవరం సర్వే నెంబర్ 520, 521, 522, 523, 524 లోని సబ్ డివిజన్ లో పలువురు నివేశన స్థలాలను కొనుగోలు చేశారు. ఇందులో 51 ప్లాట్లను భూమి పట్టాదారుల ద్వారా నేరుగా రిజిస్ట్రేషన్ చేయగా మరో 24 ప్లాట్లను మాత్రం మధ్య వర్తులే డబ్బులు తీసుకొని వీరిపేరు మీద ఉన్నటువంటు జీపీఏ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించారు. ఇట్టి ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2004 నుంచి 2006 వరకు కొనసాగింది. సొసైటీలోని మొత్తం 75మంది సభ్యులు ఒక్కొక్కరు 150 గజాలకు తగ్గకుండా తమ ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా భూములను కొనుగోలు చేశారు. ఇందులో కొందరు ఎల్ఆర్ఎస్ చెల్లించగా, మరికొందరు ఇంటి నిర్మాణం కోసం అనుమతులు కూడా పొందారు. మరికొందరు ఒక్కో గదిని, ప్రహరీని నిర్మించుకున్నారు.

### మధ్యవర్తుల తిరకాసు..

నగరం దినదినాభివృద్ధి చెందడంతో చుట్టు గ్రామాల్లోని భూములకు రెక్కలొచ్చాయి. దీంతో మధ్యవర్తులుగా ఉండి 75 ప్లాట్లను కొనుగోలు చేసేందుకు సహకరించిన వారే చికాకులు సృష్టించడం మొదలు పెట్టారు. కొనుగోలు దారులతో సఖ్యతతో ఉన్నట్లుగానే మధ్యవర్తులు నటిస్తూనే భయభ్రాంతులకు గురి చేశారు. కొనుగోలు దారులు నిర్మించుకున్న ఇండ్లను, ప్రహరీలను తొలగించి గుర్తు తెలియని వ్యక్తులు వాటిని తొలగిస్తున్నారంటూ నమ్మబలికేందుకు ప్రయత్నించారు.

### 2019లో సైసైటీ ఏర్పాటు..

ప్లాట్లు కొనుగోలు చేసిన 75మంది ఒక సొసైటీగా ఉంటేనే నివేశన స్థలాలు దక్కుతాయని భావించి 21మంది సభ్యులతో ఎస్సార్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ను ఏర్పాటు చేశారు. 26–09–2019న TMC/WGL/DCO/2019/141 రిజిస్టర్ చేశారు. ఇందులో 9మంది కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. అధ్యక్షురాలిగా పంద్రాల శ్రీదేవి, ప్రధాన కార్యదర్శిగా బూర జంపయ్యతోపాటు మిగతా పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. సహకార శాఖ నిబంధనల మేరకు బందువులు కమిటీలో ఉండ కూడదన్న నిబంధనను అప్పుడే తుంగలో తొక్కి పంద్రాల శ్రీదేవి భర్త పంద్రాల సంపత్ కుమార్ ను కార్యవర్గ సభ్యుడిగా నియమించారు.

### డెవలప్ మెంట్ పేరిట మోసం..

21మంది సభ్యులతో 2019 లో ఏర్పడిన సొసైటీలో మొత్తం 75 మంది సభ్యులుగా చేరారు. భూమి పడావు పడ్డట్లు ఉంటే ఆక్రమణలు జరిగే అవకాశం ఉన్నందున అందరం కలిసి డెవలప్ చేసుకుందామన్న ప్రతిపాదనను అధ్యక్ష, కార్యదర్శులు పంద్రాల శ్రీదేవి, బూర జంపయ్య తీసుకొచ్చారు. దీంతో కొంతమంది సభ్యులు పలు నిబంధనలతో తమ ప్లాట్లను పంద్రాల శ్రీదేవి, బూర జంపయ్యకు జీపీఏ ఇచ్చారు. ఇక్కడే అసలు తిరకాసు మొదలైంది. అమాయకుల భూములపై కన్నేసిన పంద్రాల శ్రీదేవి, ఆమె భర్త సంపత్ కుమార్, బూర జంపయ్య కావాలనే డెవలప్ మెంట్ ప్రతిపాదన తీసుకొచ్చినట్లు ఇతర సభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే ఏళ్లు గడుస్తున్నా డెవలప్ మెంట్ ఆనవాళ్లు లేకపోవడంతోపాటు అసలు ప్లాట్ల ఓనర్ కు తెలియకుండానే అక్రమ మార్గంలో జీపీఏ ఇచ్చిన వారి భూములను అమ్ముకొని పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకున్నట్లు సొసైటీ సభ్యులు ఆరోపించారు.

### పోలీసులు, సహకార శాఖకు ఫిర్యాదు..

దీంతో అప్రమత్తమైన సొసైటీ సభ్యులు కేయూ పోలీసులకు, హనుమకొండ జిల్లా కో–ఆపరేటివ్ అధికారికి ఫిర్యాదు చేశారు. సొసైటీలోని ఆరుగురు సభ్యుల సంతకాలను కూడా అధ్యక్ష, కార్యదర్శులు దురద్దేశ పూర్వకంగా పొర్జరీ చేశారని సభ్యులు ఆరోపించారు. మీరు చేసుకున్న రిజిస్ట్రేషన్లు చెల్లనేరవు.. మేము ఇచ్చినంత భూమిని తీసుకోవాలంటూ భయభ్రాంతులకు గురి చేయడంతోపాటు సైట్ మీదుకు ఎవరైనా వెలితే వారిపై దాడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సహకార శాఖ అధికారులు విచారణ నిర్వహించగా కేయూ పోలీసులు పంద్రాల శ్రీదేవి, ఆమె భర్త పంద్రాల సంపత్ కుమార్, బూర జంపయ్యలపై ఎఫ్ఐఆర్ నెంబర్ 567/2023 ద్వారా కేసు నమోదు చేశారు. అయితే సహకార శాఖ అధికారులు ఎంక్వైరీకి ఆదేశించి చేతులు దులుపుకోగా, పోలీసులు కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత వరకు ఏ ఒక్కరిపై కూడా చార్జి షీట్ దాఖలు చేసి కోర్టుకు సమర్పించలేదు.

### కమిటీ నుంచి తొలగింపు..

సొసైటీలో వచ్చిన ఆరోపణలపై స్పందించిన సొసైటీ సభ్యులు అత్యవసర సమావేశాన్ని నిర్వహించుకున్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన సొసైటీ అధ్యక్షురాలు పంద్రాల శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి బూర జంపయ్య, కార్యవర్గ సభ్యుడు పంద్రాల సంపత్ కుమార్ లను కార్యవర్గం నుంచి తప్పిస్తూ సొసైటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. సొసైటీ సభ్యులందరికీ జవాబుదారీగా ఉండాలన్న సంకల్పంతో ముగ్గురితో తాత్కాలికంగా కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. కొత్త కమిటీ అధ్యక్షుడిగా పోలాడి రంగారావు, ప్రధాన కార్యదర్శిగా వేముల అనంత రెడ్డి, ఉపాధ్యక్షుడిగా డి.సంజీవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### ఏప్రిల్ 20న సర్వసభ్య సమావేశం..

తాత్కాలిక కమిటీని ఆధ్వర్యంలోనే ఏప్రిల్ 20న ఉదయం 10.30 గంటలకు పోతూరి ప్రతాప్ రెడ్డి, ఇంటి నెంబర్ 1–7–492, రెవెన్యూ కాలనీ, సుబేదారిలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమావేశంలో ఎస్సార్ సొసైటీ సభ్యులందరూ పాల్గొని తమ అభిప్రాయాలను కమిటీతో పంచుకోవాలని సూచించారు. అదే విధంగా గత కమిటీ చేసిన అనేక అవినీతి అక్రమాలపై కూడా ఈ సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రకటించారు.

## ఒకే దేశం.. ఒకే ఎన్నిక

- అదే బీజేపీ దృష్టికోణం
- ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఒకే దేశం.. ఒకే ఎన్నికతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. బీజేపీ వరంగల్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ అధ్యక్షతన 'ఒకే దేశం..ఒకే ఎన్నిక : బీజేపీ దృష్టికోణం' అనే అంశంపై నిర్వహించిన కార్యశాలలో గంట రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. దీని వల్ల ఒనగూరే ప్రధాన ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఎన్నిక కోసం ఖర్చు చేసే వేల కోట్ల రూపాయల ప్రజా ధనం ఆదా అవుతుందని, ప్రభుత్వం పాలనపై దృష్టి సారించేందుకు వీలవుతుందని, తరచూ జరిగే ఎన్నికల వల్ల పాలనా పనులకు అంతరాయం ఉండదన్నారు. అదే విధంగా నిరంతర ఎన్నికల నిర్వహణ భారాన్ని తగ్గిస్తుంది, సిబ్బంది వినియోగం మెరుగుపడుతుందని, వ్యవసాయ మరియు అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతం లభిస్తుందని, ఎన్నికల కోడ్ కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు ఆటంకాలు ఉండవన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం పెరుగుతుందని, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి లోక్ సభకు, శాసన సభకి స్థానిక సంస్థలైన జిల్లా పరిషత్, మండల పరిషత్తు సర్పంచులు, పురపాలికా నగరపాలిక, మహానగర పాలిక, ఎన్నికలు జరగాలని బీజేపీ 1984 నుంచి ఈ ప్రతిపాదన చేస్తుందని గుర్తు చేశారు. 1952 నుంచి 1967 వరకు దేశంలో పార్లమెంటుకు, అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వన్ నేషన్–వన్ ఎలక్షన్ జిల్లా కో–కన్వీనర్లు రేసు శ్రీనివాస్, షేర్ల అనిల్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, గురుమూర్తి శివకుమార్, రత్నం సతీష్ షా, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా పదాధికారులు, మండల వన్ నేషన్–వన్ ఎలక్షన్ కన్వీనర్, కో కన్వీనర్లు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులు

- కాశిబుగ్గలో యువకుడి బలి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులతో కాశీబుగ్గ శాంతినగర్ ప్రాంతంలోని దళిత సామాజిక వర్గానికి చెందిన పర్లపల్లి శ్రీనివాస్ (37) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాశీబుగ్గ శాంతి నగర్ కి చెందిన పర్లపల్లి శ్రీనివాస్ మేస్త్రి పని చేస్తుండేవారు. తన సొంత ఇంటిపై, పరకాలలోని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ సంస్థలో హోమ్ లోన్ తీసుకున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేక మార్చి నెల వాయిదా చెల్లించలేక పోయాడు. వచ్చే నెల కడతాం అని చెప్పిన వినకుండా కలెక్షన్ వ్యక్తులు మారేపల్లి సందీప్, రాజు నానా బూతులు తిడుతూ, కట్టకపోతే ఇల్లును వేలం పాట వేస్తామని మేనేజర్ ద్వారా బెదిరింపులు చేశారని ఆరోపించారు. లోను కట్టని వాడివి నీ బతుకు ఎందుకురా, చస్తే చావు అని ఇష్టం వచ్చినట్లు తిట్టగా బాధితుడు తన ఇంటి మెట్లపై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతుడి భార్య పిర్యాదు మేరకు ఇంతేజార్గంజ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. హోమ్ లోన్ అనేది సెక్యూరిటీ లోన్ అయినా కాని, కలెక్షన్ వ్యక్తులు ఇష్టం వచ్చినట్లు దౌర్జన్యం చేయడం సమంజసం కాదని వారి మీద చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, అలాగే నూతన పోలీసు కమిషనర్ చొరవ తీసుకొని ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ఆగడాలు అరికట్టాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

# పంజాబ్ ప్రభుత్వాన్ని తక్షణమే భర్తరఫ్ చేయాలి

## ◆ ఎస్‌కేఎం ఆధ్వర్యంలో నిరసన




**వరంగల్ వాయిస్, వరంగల్ :** పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే భర్తరఫ్ చేయాలని అక్కడి గవర్నర్‌ను ఎస్‌కేయం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ ప్రభుత్వం ఈ నెల 19న పంజాబ్–ఢిల్లీ సరిహద్దుల్లో రైతు సంఘాల నాయకులపై లాఠీచార్జి జరిపి, వారిని అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ, దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేయం) జాతీయ కమిటీ పిలుపునిచ్చింది.ఈ నేపథ్యంలో, వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో రైతు సంఘాల నాయకులు నల్ల జెండాలతో ధర్నా నిర్వహించారు. కేంద్ర, పంజాబ్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, రైతు హక్కుల కోసం తమ పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించారు. గతంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జాతీయ రైతు సంఘాల నాయకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు కొనసాగుతున్న సమయంలో, రైతు నాయకులు జగ్జీత్ సింగ్ దలేవాల్, శ్రవణ్ సింగ్ పాంతర్ సహా 400 మంది రైతు నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి, అబద్ధపు కేసులు బనాయించి జైల్లో పెట్టారని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. గత 13 నెలలుగా రైతులు కనౌరి, శంభు జాతీయ రహదారులపై నిరవధిక ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో, పోలీసులు రైతు టెంట్లను పీకి వేసి, వేదికలను బుల్డోజర్లతో కూల్చివేసి, వారి వంట సామాగ్రిని నాశనం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. రైతులకు కనీస మద్దతు ధర హక్కు చట్టాన్ని అమలు చేయాలని, రైతు రుణమాఫీ తప్పనిసరిగా చేయాలని, బడా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉన్న కొత్త వ్యవసాయ ముసాయిదా బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని రైతు సంఘాల నేతలు డిమాండ్ చేశారు. అంతేకాక, ఎఫ్‌సీఐ, సీసీఐ, నా ఫెడ్ సంస్థలను నాశనం చేసే ప్రయత్నాలను తక్షణమే ఆపివేయాలని హితవు పలికారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్‌కేయం నాయకులు రాచర్ల బాలరాజు, సోమిడి శ్రీనివాస్, ఎండీ ఇస్మాయిల్, ఇంద్రసేన, సుధమల్ల భాస్కర్, అయిత నాగేశ్, హంసల్ రెడ్డి, మైదంపాని బి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ, దాడువాయి కార్మికులకు లైసెన్సులు



**వరంగల్ వాయిస్, జమ్మికుంట:** రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం హమాలీ, దాడువాయి కార్మికులకు లైసెన్సులను జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీ, దాడువాయి కార్మికులు పాలకవర్గం లేకపోవడంతో లైసెన్స్ సంబంధిత ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించి తక్షణమే లైసెన్సులు మంజూరు చేయాలని ఆదేశించారు. శుక్రవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం చేతుల మీదుగా హమాలీ, దాడువాయి కార్మికులకు లైసెన్సులు అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు చైర్‌పర్సన్‌ను ఘనంగా సత్కరించి, పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు, కార్మిక సోదరుల సంక్షేమం కోసం పనిచేస్తుందని, వారికి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్.మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్.రాజా, హమాలీ, దాడువాయి సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉగాది కవి సమ్మేళనం

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** శ్రీ రాజరాజ నరేంద్రాంధ్ర భాషా నిలయంలో గురువారం రాత్రి జాతీయ సాహిత్య పరిషత్, భాషా నిలయం సంయుక్త నిర్వహణలో ఉగాది కవి సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భాషా నిలయం ఉపాధ్యక్షులు న్యాలకొండ భాస్కరరావు అధ్యక్షత వహించారు. కవి సమ్మేళనంలో భాషా నిలయం ప్రధాన కార్యదర్శి కుందావజ్జుల కృష్ణమూర్తి, జాతీయ సాహిత్య పరిషత్, హనుమకొండ శాఖ ప్రధాన కార్యదర్శి తాడిచర్ల రవి ప్రసంగిస్తూ, ఉగాది పండుగకు సాహిత్యానికి అటువంటి అవినాభావ సంబంధముందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నూతన సంవత్సరాన్ని సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేసేలా స్వాగతిస్తూ కవి సమ్మేళనాలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో ప్రముఖ కవులు శనిగరపు రాజమోహన్, గన్నోజు ప్రసాద్, దేషిని శ్రీధర్, సముద్రాల కుమారస్వామి, గజవెల్లి నరసింహస్వామి, అలాగే కవయిత్రులు మెరుగు అనురాధ, ఉదయశ్రీ ప్రభాకర్, అరుణ కీర్తి పతాక, రమాదేవిలతో పాటు 60 మంది కవులు, కవయిత్రులు పాల్గొన్నారు. ఉగాది శోభను చాటుతూ తమ సృజనాత్మక కవితలతో సభను అలరించారు. అనంతరం, పాల్గొన్న కవులను ఘనంగా సత్కరించారు.




## వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రీ భద్రకాళి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హిందూ విజయ యాత్రను విజయవంతం చేయాలని హిందూ సేవా సమితి అధ్యక్షుడు నాగపురి వెంకటేష్ గౌడ్ కోరారు. శ్రీరామనవమి సందర్భంగా హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ఓరుగల్లులో శ్రీరామనవమి రోజున సాయంత్రం 4 గంటలకు హిందూ విజయ యాత్ర (బైక్ ర్యాలీ) నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విజయ యాత్ర కాజీపేటలోని కడిపికొండ బ్రిడ్జి వద్ద ప్రారంభమై, సుబేదారి, హనుమకొండ చౌరస్తా, పోచం మైదాన్ మీదుగా సాగి, దుర్గేశ్వరాలయంలో ముగుస్తుందని వివరించారు. యాత్రకు సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం భద్రకాళి దేవాలయం ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషు అయ్యగారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రకాళి శేషు మాట్లాడుతూ ఇలాంటి శోభాయాత్రలు హిందువుల ఐక్యతకు, చైతన్యానికి దోహదపడతాయని అన్నారు. హిందూ సేవా సమితి అధ్యక్షులు నాగపురి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, ఈ విజయ యాత్రలో శ్రీరాముడి 12 అడుగుల విగ్రహంతో ఘనంగా శోభాయాత్ర నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వరంగల్ ట్రైసిటీలోని రామభక్తులు, హిందూ భక్తులు, అయ్యప్ప స్వామి భక్తులు, హనుమాన్ భక్తులు భారీగా తరలి వచ్చి విజయ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, హిందూ సేవా సమితి సభ్యులు, కార్యకర్తలు వెంకట్ రెడ్డి, క్రాంతి, నిఖిల్, రవి, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**వరంగల్ వాయిస్, సుబేదారి :** వరంగల్ నగర పరిధిలో శాంతి భద్రతలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టిందని సుబేదారి ఇన్ స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం నగరంలో ఉన్న రౌడీషీటర్లను సుబేదారి పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఇన్ స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలిగించే విధంగా ఎవరు వ్యవహరించిన చర్యలు కఠిన తరంగా ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు ఎలాంటి అల్లర్లకు, బెదిరింపులకు పాల్పడవద్దన్నారు. లేకుంటే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అందరికీ ఆదర్శం "దేవసేన"



**వరంగల్ వాయిస్, వరంగల్:** ఆమె జీవితం ఆదర్శప్రాయం. లోకాన్ని వీడినా, మరొకరికి దృష్టిని ప్రసాదించి, తన ధన్యజీవితాన్ని సార్థకం చేసుకున్న కూర దేవసేన (70) గురువారం సాయంత్రం పరమపదించినారు. సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి కుమారుడు కూర సందీప్ కుమార్, ఇతర కుటుంబ సభ్యులు ఆమె నేత్రదానానికి సమ్మతించారు. కుటుంబ సభ్యుల సహకారంతో, బంధువులైన అంజన్ నేత్రదానం ప్రోత్సహించారు. హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌కు చెందిన టెక్నీషియన్ ఎం.రాజేంద్ర ప్రసాద్ ఆమె నేత్రాలను సేకరించారు. కూర దేవసేన ఈ మహత్తర నిర్ణయం, బంధుమిత్రులకు, సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# చర్లపల్లి పాఠశాలను సందర్శించిన ములుగు జిల్లా విద్యార్థులు



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం నారాయణపూర్ పీఎంశ్రీ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ట్విన్నింగ్ స్కూల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ట్విన్నింగ్ స్కూల్స్ అనే కార్యక్రమం ద్వారా వివిధ సామాజిక–ఆర్థిక నేపథ్యాల నుంచి వచ్చిన పాఠశాలల మధ్య అనుభవాలను, వనరులను పంచుకోవడం దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ములుగు జిల్లా నుంచి వచ్చిన బృందానికి తమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయుడు టి. ఓదేలు మాట్లాడుతూ, చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఎంతో అభివృద్ధి చెందినదని, ప్రత్యేకించి ప్రార్థనా విధానం, లైబ్రరీ, వంటగది, తరగతి గదులు, కిచెన్ గార్డెన్, ఆట స్థలం, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో బాగా నిర్వహించబడుతున్నాయన్నారు. ఇక్కడి వినూత్న బోధనా పద్ధతులు, ప్రత్యక్ష–పరోక్ష బోధనా విధానాలను అధ్యయనం చేయడం తమ పాఠశాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని చెప్పారు. స్కూలు ప్రాంగణంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించి అభినందించారు. అనంతరం ఇరు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు కంచరాజు కుమార్, పీఎంశ్రీ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. ఓదేలు, ఉపాధ్యాయులు బి. కమలాకర్, డి. సదయ్య, పి.రాకేష్, ఎం. రేవతి, యస్.సదానందం, ఐఆర్పి రమేష్, అంగన్వాడీ టీచర్లు భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలను ధీటుగా తిప్పికొట్టాలి

## ➲ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పెద్ద వంగర మండల కేంద్రంలోని శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్, గ్రామ కోఆర్డినేటర్ల వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ నాయకులు ఎంతటి ఇబ్బందులు కలిగించినా, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలు, సోషల్ మీడియా నాయకుల త్యాగం వల్లే కాంగ్రెస్ అధికారం పొందిందని ప్రశంసించారు. పార్టీ నాయకులకు ఏమైనా ఆపద వచ్చినా, తాను వారి వెంట ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను నేరుగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను ధీటుగా తిప్పికొట్టాలని కోరారు. పార్టీ కోసం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు, నాయకుడికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందని, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. సమీపిస్తున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేసి పార్టీ బలోపేతానికి, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకుడు నెహ్రూ నాయక్, మండల కోఆర్డినేటర్లు గంజి విజయపల్ రెడ్డి, రెంటల గోవర్ధన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యువజన అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, ఏఎంసీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీడబ్ల్యూఎంసీ ఇంచార్జి బయాలజిస్ట్ గా రాజారెడ్డి బాధ్యతల స్వీకరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సీఎంహెచ్ఓ రాజా రెడ్డి జీడబ్ల్యూఎంసీ ఇంచార్జి బయాలజిస్ట్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రేటర్ వరంగల్ అర్బన్ మలేరియా హెల్త్ ఇన్ స్పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఫీల్డ్ వర్కర్లు, మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఇన్ స్పెక్టర్లు బి.రవి, జి.మధుకర్, హెల్త్ అసిస్టెంట్లు ఎస్. స్వామి, పాశం రవి యాదవ్, ఫీల్డ్ వర్కర్లు డి.రమేశ్, ఎం.ఆరోగ్యం, ఎం.సమ్మయ్య, మార్త సమ్మయ్య, ఎం.నరేశ్, ఎస్.రాజు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, సంగెం :** బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగాఉంటామని బీజేపీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ భార్య పుష్ప ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే, తన వంతుగా ఆర్థిక సహాయం అందజేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మూల్కా ప్రసాద్, దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, బత్తుల సుమంత్, సింగవేన భరత్ యాదవ్, సింగారపు శ్రీనివాస్, కాగితాల సాయికుమార్, బత్తుల విశ్వాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పంట చేలల్లో అడవి పందుల భీభత్సం



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని మానేరు పరివాహక ప్రాంతం కొయ్యూరు, వల్లెంకుంట, కుంభంపల్లి, కొండంపేట గ్రామాల్లోని పంట పొలాల్లో అడవి పందులు భీభత్సం సృష్టిస్తున్నాయి. సమీప అటవీ ప్రాంతం నుంచి వస్తున్న అడవి పందులు రాత్రి వేళల్లో చేతికి అందిన వరి పంటను ధ్వంసం చేస్తున్నాయి. పందుల సంచారంతో పొలాల వైపు వెళ్లడానికి రైతులు భయపడుతున్నారు. గతంలో కొండంపేట గ్రామ పంచాయతీ పరిధిలో బాల్నే సంపత్, మల్కల్ల మల్లయ్య అనే ఇద్దరు రైతులపై అడివి పందులు దాడి చేసి చంపేసి, మరి కొందరు రైతులను తీవ్రంగా గాయపర్చిన ఉదంతాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అడవి పందుల సంచారం విషయంలో తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ముందస్తుగా ఉపాధ్యాయుల బడిబాట



**వరంగల్ వాయిస్, కమలాపూర్:** రాబోయే విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని కమలాపూర్ మండలం భీంపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ముందస్తుగా విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాటికొండ వీరస్వామి మాట్లాడుతూ, విద్యా సంవత్సరం చివర్లోనే తల్లిదండ్రులు, యువత, ప్రజాప్రతినిధులను కలవడం ద్వారా ముందుగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తే, వచ్చే ఏడాది విద్యార్థుల ప్రవేశాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అందుకే, ఈ కార్యక్రమాన్ని ముందుగా చేపట్టామని పేర్కొన్నారు. పాఠశాల అందిస్తున్న సౌకర్యాలను వివరించేందుకు, అలాగే ఉపాధ్యాయ బృందం విద్యార్హతలను తెలియజేయడానికి ప్రత్యేక కరపత్రాన్ని ముద్రించి, మండల విద్యాశాఖ అధికారిచే ఆవిష్కరించారు. గత వారం రోజులుగా ఉపాధ్యాయ బృందం గ్రామంలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, యువతతో సమావేశమై, వారికి కరపత్రాలను అందజేస్తూ, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించేందుకు గట్టి పునాది వేస్తామనే నమ్మకాన్ని తల్లిదండ్రుల్లో కల్పిస్తున్నారు. తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. త్వరలోనే బడి ఈడు పిల్లల తల్లిదండ్రులతో ఉపాధ్యాయ బృందం సమావేశం నిర్వహించనుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు మార్గదర్శకమని మండల విద్యాశాఖ అధికారి అభిప్రాయపడ్డారు. భీంపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు ఎన్. ప్రభాకర్ రెడ్డి, బి.జోత్స్న, కె.సుజాత, అంగన్వాడీ టీచర్ ఏ. వరలక్ష్మి, ప్రీ ప్రైమరి టీచర్ కె.పూజిత, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు విరాళాలు

**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఉద్దేశంతో గణపురం మండల కేంద్రానికి చెందిన అశోక్ ఫొటోగ్రఫీ నిర్వాహకులు దండగుల అశోక్ 50 కేజీల బియ్యాన్ని కర్షక్ పెట్లేజర్స్ నిర్వాహకులు దేశముఖ ప్రదీప్ 100 కేజీల బియ్యాన్ని, హరిహర దస్తావేజ లేఖరి నిర్వాహకులు తాళ్లపల్లి పావని నిరంజన్ గౌడ్, దాము కిరాణం నిర్వాహకులు 10 లీటర్ల వంట నూనెను, ఆలయ అభివృద్ధిలో భాగంగా గాజర్ల రఘుపతి కీర్తిశేషులు జ్ఞాపకార్థం వారి కుమారుడు గాజర్ల రాజు ( చింటూ ) రూ. 5.116, ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కు అందజేశారు. అదేవిధంగా దండగుల అశోక్ మాట్లాడుతూ గణపురం మండల కేంద్రంలోని రామాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు తన వంతుగా స్వామికి పూలమాలను తీసుకుంటానని చెప్పారు. ఆలయ అభివృద్ధికి భక్తులు అధిక సంఖ్యలో విరాళాలను అందజేయడం హర్షం వ్యక్తం చేశారు. ఆలయ అర్చకులు ముసునూరి నరేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# కోటగుళ్లలో ఏవీఎల్ఎన్ రావు పూజలు



**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శుక్రవారం మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మి నరసింహారావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మహిళలు స్వయం సాధికారత సాధించాలి

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** మండలం పరిధిలోని పెగడపల్లి గ్రామంలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన అభ్యర్థులకు అలాగే సిరీ స్వచ్ఛంద సంస్థ వరంగల్ వారు నిర్వహించిన శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు స్థానిక రవి నాయక్ కార్పొరేటర్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవి నాయక్ మాట్లాడుతూ మహిళలు ఎంతో చైతన్యవంతంగా ఉండి మంచి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సిరి స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం సురేందర్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అనేకం ఉన్నా నేర్చుకునే మహిళల ఆసక్తే మంచి భవిష్యత్తును పునాది వేస్తుందన్నారు. అదేవిధంగా మీ పిల్లల్ని సెల్ ఫోన్ నుంచి దూరంగా ఉంచి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో



ఎఫ్ఎంఎం సాంఘిక సేవ సంస్థ ప్రతినిధులు సుదర్శన్ మాట్లాడుతూ పెగడపల్లి మహిళలు ఇంకను టైలర్ ఒక్కటే కాకుండా మగ్గం వర్క్, కంప్యూటర్ వర్క్, చేతి వృత్తులలో నైపుణ్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, డాక్టర్ పరికి సుధాకర్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్, టీచర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం దర్గాలో ముజావర్ల దోపిడీ

➲ బలవంతంగా వసూళ్లు
➲ ఇవ్వని భక్తులపై వేధింపులు
➲ అడ్డుకట్ట పడేదెప్పుడూ..?



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని అన్నారం గ్రామంలోని దర్గాకు వచ్చే భక్తులను దర్గా ముజావర్లు దోపిడీ చేస్తున్నారు. డబ్బులు ఇవ్వాలంటూ వేధింపులకు గురిచేస్తున్నారు. ముజావర్లు పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, చెల్లించేందుకు నిరాకరించిన భక్తుల నుంచి వస్తువులను స్వాధీనం చేసుకుంటున్నారని పలువురు భక్తులు



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ప్రముఖ యాత్రా స్థలం అయినటువంటి పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి బాబా దర్గాలో దర్శనం కోసం వచ్చిన భక్తుల నుంచి అక్కడి ముజావర్లు బలవంతంగా డబ్బుల డిమాండ్ చేస్తున్నారని.. డబ్బులు ఇవ్వని భక్తులపై వేధింపులకు పాల్పడుతున్నారని పలువురు భక్తులు ఆరోపించారు. బలవంతంగా వసూళ్ల సేకరణను అరికట్టేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఇక్కడి పరిస్థితి ఉన్నతాధికారులకు తెలిసినా చర్యలు తీసుకోవడం లేదని గ్రామ నాయకులు, యువకులు పేర్కొంటున్నారు. ముజావర్ల నిరంకుశ ప్రవర్తన నుంచి భక్తులు రక్షణ కోరుతున్నారు.

# ఏప్రిల్ 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ

## పోలీసు శాఖ అనుమతికి వినతి




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా ఏప్రిల్ 27న వరంగల్ లో భారీ రజతోత్సవ సభ నిర్వహించనున్నారు. ఈ సభా స్థలంగా హనుమకొండలోని ఎల్కతుర్తిను ఎంపిక చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం, పోలీసు అనుమతి కోసం వినతిపత్రాన్ని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన, సభ కోసం అనేక స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు నిర్ణయం మేరకు, ఉమ్మడి వరంగల్, మెదక్, కరీంనగర్ జిల్లాల మధ్య కేంద్రంగా ఉన్న ఎల్కతుర్తిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ప్రదేశం మూడు ప్రధాన జాతీయ రహదారులు కలిసే ప్రాంతంగా ఉండటంతో, సభకు హాజరయ్యే ప్రజలకు ప్రయాణ సౌలభ్యం ఉంటుంది. భారీ సంఖ్యలో ప్రజల రాకపోకల దృష్ట్యా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. వేసవికాలం నేపథ్యంలో 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచనున్నారు. ప్రజల రవాణా, భద్రత కోసం వలంటీర్లను నియమించి సేవలు అందించనున్నారు. సభకు లక్షలాదిమంది ప్రజలు తరలివస్తారని అంచనా. సభ విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు నేతలు వెల్లడించారు.

# రంగశాయిపేటలో ఉగాది కవి సమ్మేళనం

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** రంగశాయిపేటలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మనోల్లాస సాహితీ కళాకారుల సంక్షేమ సంఘం, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్, తెలంగాణ వరంగల్-హనుమకొండ జిల్లా శాఖల ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు అష్టావధానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి కర్ణ బ్రాహ్మణ అవధాని చేపూరి శ్రీరామ్ ముఖ్య అవధానిగా వ్యవహరించనున్నారు. అనంతరం ఉగాది కవి సమ్మేళనం కూడా నిర్వహించనున్నట్లు మనోల్లాస సాహితీ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షు-ci డాక్టర్ దోమల భిక్షపతి, ప్రధాన కార్యదర్శి దోమల నగేశ్, గౌరవ అధ్యక్షులు జక్కం దామోదర్, దోమల రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా శాఖ అధ్యక్షులు అంకేశ్వరపు కుమారస్వామి, ఎఫ్.ఎస్. అలి, ప్రధాన కార్యదర్శులు వనం సదానందం, అల్లం నర్సయ్య, సలహాదారుడు సొల్లేటి లక్ష్మి నారాయణ పాల్గొననున్నారని పేర్కొన్నారు. డాక్టర్ దోమల భిక్షపతి, జక్కం దామోదర్ మాట్లాడుతూ "గత 13 సంవత్సరాలుగా ఉగాది కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నాం. ప్రతి ఏడాది కవులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. ఈసారి కూడా కవి సమ్మేళనం కొనసాగించడంతో పాటు, ప్రత్యేకంగా అష్టావధానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కవులు, కళాకారులు, భాషాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# తూర్పు జర్నలిస్టుల ఆకాంక్ష మేరకు ముందుకెళ్తాం

◆ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు
◆ వరంగల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు చర్చలు

**హనుమకొండ, వరంగల్ వాయిస్ :** వరంగల్‌కు ప్రత్యేక ప్రెస్ క్లబ్ ఏర్పాటు అంశంపై తూర్పు జర్నలిస్టుల ఆకాంక్షలను గౌరవిస్తూ ముందుకెళ్తామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు తెలిపారు. శుక్రవారం, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో తూర్పు జర్నలిస్టు నాయకులు ప్రెస్ క్లబ్ బాధ్యులతో సమావేశమయ్యారు. వరంగల్ ప్రత్యేక జిల్లాగా ఏర్పడిన నేపథ్యంలో తమకంటూ ఓ ప్రెస్ క్లబ్ ఏర్పాటు అవసరమని తూర్పు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. క్లబ్ ఏర్పాటుకు సహకరించాల్సిందిగా, ఫర్నిచర్‌తో పాటు కొంత ఆర్థిక సహాయాన్ని అందించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా, ప్రెస్ క్లబ్ పూర్వ బాధ్యులు, వివిధ యూనియన్ల నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వేముల నాగరాజు హామీ



ఇచ్చారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, తూర్పు జర్నలిస్టుల నేతలు బుదారపు శ్రీనివాస్, సంగోజు రవి, కోరుకొప్పుల నరేందర్, దుర్గాప్రసాద్, తౌటి కామేశ్వర్, విజయ్ కుమార్, విజయ్ రాజ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండలంలోని మలకపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బొజ్జ మధుకర్ తండ్రి అయిలయ్య కుటుంబాన్ని, నీరుకుల్లా గ్రామానికి చెందిన వేల్పుల సాంబలక్ష్మి కుటుంబాన్ని, అలాగే పెంచుకులపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోరే రమేష్ తండ్రి సాంబయ్య మృతి చెందగా ఆయన కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బుల్ల బోయిన రవి యాదవ్, సాహోరే రాజేశ్వ రావు, పాపం రవీందర్, ఒరేయ్ సుధాకర్ రెడ్డి, రేవూరి ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి నిర్మాణ పనులు చేపట్టాలి

**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలో ఉన్న ఊర పోచమ్మతల్లి గుడి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని తక్షణమే గుడి నిర్మాణ పనులు చేపట్టాలని మాదాసు మొగిలి గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలంలో పోచమ్మ తల్లి వద్దకు మొక్కులు చెల్లించుకునేందుకు వెళితే మహిళలు, చిన్నా, పెద్దలు



తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. గుడి పూర్తిగా శిథిలమైందని గత రెండేళ్ల క్రితం పోచమ్మ తల్లి ఆలయం నిర్మించేందుకు అన్ని కుల సంఘాలు, రాజకీయ నాయకులు, గ్రామ పుర ప్రముఖులు, యువత ఆధ్వర్యంలో గుడి నిర్మాణ కమిటీ వేసి విరాళాలు భారీగా వసూలు చేశారు. రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆ పనుల ఊసే ఎత్తడం లేదని, ఫొటోలు వాట్సాప్ గ్రూప్ లో మెసేజ్ లతో సరిపెట్టారు కానీ, పనులు మొదలు పెట్టడం లేదన్నారు.. కనీసం ఒక్క రోజు కూడా మీటింగ్ పెట్టి కార్యాచరణ తెలుపడం లేదని మండిపడ్డారు. గ్రామస్థుల అందరి మదిలో ఈవిషయమే మెదులుతున్న ప్రశ్నించేందుకు ఎవరు సహసించడం లేదన్నారు. కమిటీ వేసిన గ్రామ పంచాయతీ ఆవరణలోనే మళ్లీ సమావేశం పెట్టి కమిటీ అసలు పనిచేస్తుందో లేదో తెలుపాలని డిమాండ్ చేశారు. కమిటీ వసూలు చేసి డబ్బుల వివరాలు సభలో తెలిపాలని, వారు పనిచేయకుంటే తక్షణమే నూతన కమిటీని ఎన్నుకుని గుడి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు.

# కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**వరంగల్ వాయిస్ చిట్యాల :** మండలంలోని నవాబ్ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బంజర్ల రవీందర్ కుమారుడు, బంజర్ల ఉదయ్ కిరణ్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబాన్ని చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి శుక్రవారం పరామర్శించి వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. వారి వెంట మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, సీనియర్ నాయకులు రాజి రెడ్డి,చిట్యాల టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ , స్థానిక నాయకులు సర్వ శరత్,యూత్ నాయకులు కిరణ్, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన చేసి బీసీలకు న్యాయమైన వాటా కల్పించాలి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్:** వరంగల్ కరీమాబాద్ లక్ష్మీనగర్‌లో శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం సమావేశం పిట్ట రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగికార్ రవిందర్, దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించి బీసీలకు న్యాయమైన వాటా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాన్ని అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించిన అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కటకం సాంబయ్య, టింగిలికార్ మహేశ్, పాడల కృష్ణమూర్తి, చల్లా సత్యనారాయణ, నెల్లుట సాంబశివుడు, మారోజు భరత్, పనికర యాకయ్య పాల్గొన్నారు.


# పందిరిగా మారిన వసతి గృహం



**వరంగల్ వాయిస్, కేయూ:** కాకతీయ యూనివర్సిటీ లోని పోతన మహిళ వసతి గృహం పరిసరాల్లో అక్రమంగా తీగలు పెరిగిపోతున్నాయి. స్కాలర్ హాస్టల్ నుంచి హాస్టల్ ఆఫీస్ రోడ్డు వరకు హాస్టల్ గోడను ఆక్రమించి, భారీగా తీగలు చాపకింద నీరులా విస్తరించాయి. అయితే, ఈ సమస్యపై ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల వ్యాఖ్యానాల ప్రకారం, ఈ తీగల కారణంగా హాస్టల్ పరిసరాల్లో పాములు సంచరించే అవకాశం ఎక్కువగా ఉంది. గతంలో ఇదే హాస్టల్ వద్ద ఓ పెద్ద కొండచిలువను చంపిన ఘటనను వారు గుర్తు చేశారు. అదేవిధంగా, సాయంత్రం 8 గంటల వరకు పోతన హాస్టల్ నుంచి పద్మాక్షి హాస్టల్ వరకు నడిచి వెళ్లే అమ్మాయిలకు భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల న్యూ పీజీ హాస్టల్ ఎదుట కూడా ఓ కొండచిలువ కనిపించి చంపిన ఘటన చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో, మహిళా వసతి గృహం పరిసరాల పరిశుభ్రతపై అధికారులు తక్షణమే దృష్టి సారించి, పెరిగిన తీగలను తొలగించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మంత్రివర్గంలో మాదిగలకు, ముదిరాజులకు స్థానం కల్పించాలి

**ఎస్సీ వర్గీకరణ జేఏసీ జిల్లా అధ్యక్షుడు పాముల రమేష్**




**వరంగల్ వాయిస్, దామెర :** సమాజంలో అధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రివర్గ విస్తరణలో స్థానం కనిపించాలని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పాముల రమేష్ అన్నారు. శుక్రవారం దామెర మండల కేంద్రంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల పక్షపాతి అని సమాజంలోని అన్ని వర్గాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో ముదిరాజుల వర్గ ప్రజలు కూడా అధిక సంఖ్యలో ఉన్నట్లు సామాజిక సర్వేలో తేలిందని వారికి కూడా మంత్రివర్గ విస్తరణలో ఒకరికి స్థానం కల్పించాలని, అప్పుడే ప్రజలు కోరుకున్న మార్పువస్తుందని అన్నారు. మాదిగల పట్ల ప్రేమ ఉన్నట్లు కేంద్ర బీజేపీ నటిస్తున్నదని వారి మంత్రివర్గంలో కూడా మాదిగలకు, ముదిరాజులకు స్థానం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు ముదిరాజులకు స్నానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# డ్రగ్స్‌ను అరికట్టేందుకు కఠిన చర్యలు



**◆ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ రూపేష్**

**వరంగల్ వాయిస్, క్రైం :** నార్కోటిక్స్ బ్యూరో పోలీస్ సూపరింటెండెంట్ సీహెచ్. రూపేష్ శుక్రవారం నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, వరంగల్‌ను సందర్శించారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఈ స్టేషన్‌ను పరిశీలించిన ఆయన, స్టేషన్ సిబ్బంది వివరాలను తెలుసుకుని, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని నిరోధించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుంచి రక్షించేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో డీఎస్పీ కే. సైదులు, ఇన్స్పెక్టర్ బి. రవిందర్, ఎస్‌ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితుడికి మొబైల్ అందజేత



**వరంగల్ వాయిస్, చిట్యాల :** మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గద్దల ప్రవీణ్ తన ఊరిలో జరిగిన పెళ్లి వేడుకలో తన వన్ ప్లస్ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. రెండు నెలల క్రితం ఆయన చిట్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, చిట్యాల పోలీసులు సి.ఈ.ఆర్. పోర్టల్ ద్వారా మొబైల్‌ను గుర్తించి బాధితుడికి తిరిగి అందజేశారు. మొబైల్ ఫోన్ తిరిగి పొందిన ప్రవీణ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా, ఫోన్ ట్రేస్ చేయడంలో సహాయపడిన కానిస్టేబుల్ లాల్ సింగ్‌ను ఎస్ఐ శ్రావణ్ కుమార్ అభినందించారు.

# ఊరెళితే జాగ్రత్తలు తీసుకోవాలి



**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ పరిసర ప్రాంతాల్లో చెడ్డి గ్యాంగ్ దొంగలు రాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలు చేస్తూ హాల్ చల్ చేస్తున్నారు. ఈ విషయంలో ప్రజలు భయపడి ఆందోళనకు గురి కావద్దని పరకాల రూరల్ సీఐ పి. రంజిత్ రావు, దామెర ఎస్సై కె. అశోక్ సూచించారు. ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో నగదు, విలువైన ఆభరణాలు పెట్టకూడదన్నారు. ఊర్లకు వెళ్లేవారు ఇంటి ప్రక్కల వారికి ఇంటిని గమనించాలని చెప్పాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే "డయల్ 100" గానీ, సీఐ 87126 85226, ఎస్సై 87126 85228 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు.

# ఇఫ్తార్ మత సామరస్యానికి ప్రతీక



**◆ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్‌పూర్:** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం కెఎన్‌ఎన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సువాసినితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత సామరస్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే గొప్ప పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. అలాగే, ముస్లిం సోదరులు ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్యా రంగాల్లో వెనుకబడి ఉన్న వారిని గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అందిస్తుందని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మైనారిటీ కార్పొరేషన్ ద్వారా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే, గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన భోజన వసతులతో కూడిన విద్యను అందిస్తున్నట్లు వివరించారు. ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మైనారిటీ వెల్ఫేర్‌కు రూ. 4,000 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి రూ. 6,000 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందుల కోసం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఇఫ్తార్ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఏసీపీ భీం శర్మ, సీఐ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, రఘునాథపల్లి, లింగాల గణపురం తహసీల్దార్లు ఎండీ మోసిన్, పోతిరెడ్డి రవీందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, డిప్యూటీ తహసిల్దార్ శంకర్, ఆర్ఐ శరత్చంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, కావటి భాస్కర్ యాదవ్, ఎండి బాష్మియా, తోటకూరి రమేష్ యాదవ్ పాల్గొన్నారు.



# అప్పుడు నాకు ఆ విషయాలు తెలీదు

**పూరీ జగన్నాథ్‌ను రిజెక్ట్ చేసిన హీరోయిన్**

**ఆ తర్వాత సినిమాల కోసం ఎదురుచూపులు**

టాలీవుడ్ ఇండస్ట్రీలో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ అంటే ఠక్కున గురొచ్చే పేరు పూరి జగన్నాథ్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన బద్రి సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. 2006లో మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాతో బాక్సాఫఈస్ వద్ద సంచలనం సృష్టించారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను రూపొందించి.. హీరోయిజం అంటే సరికొత్త అర్థం చెప్పారు. పూరి సినిమాలకు యూత్ లో మంచి క్రేజ్ ఉంటుంది. పూరి జగన్నాథ్ సినిమాల కోసం అభిమానులు, యూత్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. అలాంటి టాప్ డైరెక్టర్ సినిమాలో అవకాశం వస్తే నటించాలని ఎంతో మంది ఆర్టిస్టుల కల. కానీ ఓ హీరోయిన్ మాత్రం పూరి జగన్నాథ్ సినిమా నుంచి ఆఫర్ రిజెక్ట్ చేసిందట. మోడలింగ్ రోజుల్లో ఇండస్ట్రీ గురించి ఏమి తెలియదని.. అప్పుడే పూరి జగన్నాథ్ సినిమాలో ఛాన్స్ వచ్చిందని కానీ ఆ ప్రాజెక్ట్ చేయడానికి ఒప్పుకోలేదని చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగు చిత్రపరిశ్రమలో ఒకప్పుడు టామ్ హీరోయిన్ ఆమె. స్టార్ హీరోల సరసన ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. పెళ్లి తర్వాత సైతం కెరీర్ లో రాణిస్తుంది రకుల్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్.. కెరీర్ ఆరంభం, పెళ్లి గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లోనే మోడలింగ్ చేశానని.. ఆ సమయంలో తన ఫోటోస్ చూసి కన్నడ సినిమా నుంచి ఆఫర్ వచ్చిందని.. అప్పట్లో తనకు సౌత్ ఇండస్ట్రీ గురించి అంతగా తెలియదని చెప్పుకొచ్చింది. ఆ సినిమా వాళ్లు తన తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో గిల్లి సినిమాలో నటించానని.. సినిమా షూటింగ్ వల్ల చదువులో సమస్యలు వచ్చాయని.. ఫస్ట్ మూవీతోనే నటనకు మంచి గుర్తింపు వచ్చిందని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత తనకు పూరి జగన్నాథ్ నుంచి కాల్ వచ్చిందని.. దాదాపు 70 రోజులు డేట్స్ అడిగారని.. అందుకు తాను అంగీకరించలేదని తెలిపింది. కాలేజీ ఉందని.. కావాలంటే నాలుగు రోజులు ఇస్తానని చెప్పిందట. సినిమాల్లో ఎన్ని రోజులు వర్క్ ఉంటుందనేది తనకు అప్పట్లో తెలియదని.. ఆయన తన ఇబ్బందిని అర్థం చేసుకున్నారని తెలిపింది. ఆ సమయంలో ఎన్నో ఆఫర్స్ వదులుకున్నట్లు చెప్పుకొచ్చింది.



## అట్లీతో అల్లుఅర్జున్ సినిమా

అట్లీతో ఇప్పట్లో మూవీ చేయడం లేదని స్పష్టం చేశారు. అది భారీ బడ్జెట్ సినిమా అని అందుకే ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని చెప్పారు. కానీ భవిష్యత్తులో కచ్చితంగా అట్లీతో సినిమా ఉంటుందని అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రకటనతో బన్నీ అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సల్మాన్ ఖాన్ తో ప్రస్తుతం సినిమా లేనందున అట్లీ అల్లు అర్జున్ కాంబోలో సినిమా సెట్స్ పైకి వెళ్తుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నిజానికి బన్నీ పుష్ప తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాల్సి ఉంది. అయితే అది భారీ బడ్జెట్ మైథలాజికల్ మూవీ కావడంతో మూవీ పట్టాలెక్కేందుకు ఇంకా టైం పట్టే ఛాన్సుంది. ఈ గ్యాప్‌లో అట్లీతో మూవీ చేయాలని అల్లు అర్జున్ భావిస్తున్నట్లు సమాచారం. అట్లీ, అల్లు అర్జున్ కాంబోలో తెరకెక్కనున్న సినిమాకు ఇప్పటికే కథ ఓకే అయిందని, త్వరలోనే అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉగాది రోజున దీనికి సంబంధించి క్లారిటీ వచ్చే ఛాన్సుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే పాన్ ఇండియా రేంజ్ లో మరో హిట్ పక్కా అని బన్నీ ఫ్యాన్స్ అంటున్నారు.

## హల్‌చల్ చేస్తున్న అనన్యపాండే

బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ ముద్దుగుమ్మ 1998 అక్టోబర్ 30న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి చంకీ పాండే కూడా బాలీవుడ్‌లో ప్రముఖ నటుడు, తల్లి భావనా పాండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. లైగర్ ఈ బ్యూటీ తొలి తెలుగు చిత్రం. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించింది, కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆ తర్వాత ఈ భామ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై దృష్టి సారించింది. ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనన్య భారీ ఫాలోయింగ్ ఉంది. వ్యక్తిగత జీవితంలో ఆమె పలుమార్లు ప్రేమ వ్యవహారాల గురించి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నటుడు ఆదిత్య రాయ్ కపూర్‌తో ఆమె రిలేషన్‌షిప్ గురించి చర్చలు జరిగాయి, అయితే వారు విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. అనన్య తన నటనతో పాటు ఫ్యాషన్ సెన్స్‌తో కూడా యువతలో పాపులర్ అయ్యింది.



## వెంకటేశ్‌తో హరీశంకర్ సినిమా




ఇటీవల విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించాడు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్. దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ చిత్రం పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకర్షించడంలో విజయవంతమైంది. ఈ సినిమా ద్వారా వెంకటేష్ తన కెరీర్‌లో అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమా విజయంతో ఉత్సాహంగా ఉన్న ఈ స్టార్ హీరో, తన తదుపరి చిత్రాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వెంకటేష్ వివిధ దర్శకుల నుంచి కథలు వినడంలో బిజీగా ఉన్నాడని సమాచారం. ఈ సందర్భంలోనే ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ కూడా ఓ కథను వెంకటేష్‌కు వినిపించినట్లు తెలుస్తోంది. ఈ కథ వెంకీకి నచ్చడమే కాకుండా, నిర్మాత సురేష్ బాబు కూడా దీన్ని ఆమోదించినట్లు వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌ను వెంకటేష్ ఖరారు చేసినట్లు చర్చలు జరుగుతున్నాయి.ఈ చిత్రం వెంకటేష్ కెరీర్‌లో 77వ సినిమాగా రానున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సినీ సర్కిల్స్‌లో టాక్ నడుస్తోంది. సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా తర్వాత హరీశ్ శంకర్‌కి అసలు హిట్ లేదన్న విషయం తెలిసిందే. దువ్వాడ జగన్నాథం సినిమా కలెక్షన్స్ సాధించిన కూడా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక రీసెంట్‌గా మిస్టర్ బచ్చన్ అంటూ వచ్చి డిజాస్టార్‌ను అందుకున్నాడు. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసి మీదా ఉన్న హరీశ్ శంకర్ ప్రస్తుతం వెంకీమామ కోసం సాలిడ్ కథ రెడీ చేసినట్లు తెలుస్తుంది.

## రూ.700 కోట్ల బడ్జెట్‌తో..



బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గూ (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్టాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకోచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు సమాచారం.

# సివిల్ మ్యాటర్ లో సీఐ

- ప్రజాపాలనలో బాధితులపైనే కేసులు
- మహిళ అని కూడా చూడకుండా వేధింపులు
- రౌడీ షీట్ తెరుస్తామంటూ బెదిరింపులు
- కోర్టు ఆదేశాలు బుట్టదాఖలు
- కాపాడాలంటూ 100కు డయల్ చేస్తే ఉల్టా కేసులు పెట్టిన పోలీసులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పేరుకేమో ప్రజాపాలన జరుగుతున్నదంతా రాక్షస పాలన అని, ఖాకీలను అడ్డం పెట్టుకుని ప్రజాప్రతినిధులు ముఖ్యంగా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు చేస్తున్న దుర్మార్గాలకు అంతులేదని దుగ్గంపుడి టేకులమ్మ, అమె కుమారుడు రంజిత్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం బాలసముద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం రెడ్డిపురం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 126 లో దుగ్గంపుడి టేకులమ్మకు ఎకరం భూమి ఉంది. అయితే ఈ భూమి కోసం గతంలో అవతలి పక్షం మధ్య సివిల్ తగాదా నడిచింది. కోర్టులో ఇరువర్గాలు సుధీర్ఘ న్యాయ పోరాటం చేశాయి. అయితే ఈ భూ తగాదాను పరిష్కరించుకునేందుకు జిల్లా న్యాయస్థానం అడ్వకేట్ కమిషన్ ని నియమించి ఇరువర్గాల సమక్షంలోనే వారి సమ్మతితోనే రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. హనుమకొండ జిల్లా కోర్టు, తెలంగాణ హైకోర్టు సైతం సదరు టేకులమ్మ ఆమె కుమారుడు రంజిత్ కుమార్ కు అనుకూలంగా తీర్పునిచ్చింది.

2017లోనే ఈ భూ తగాదాకు కోర్టులు పరిష్కారం చూపించాయి. 2019 మే 31 నుంచి గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ గుర్తింపుతో సదరు స్థలానికి ఇంటి పన్ను, కరెంట్ బిల్లు కడుతూ వస్తున్నారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత సదరు స్థలంపై స్థానిక ఎమ్మెల్యే మనుషుల కన్నుపడింది. దీంతో బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించి కోర్టు ఉత్తర్వులను ముందుపెట్టినా పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని టేకులమ్మ, రంజిత్ కుమార్ ఆరోపించారు. గత సంవత్సరం మే నుంచి సదరు స్థలాన్ని కబ్జా చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మనిషిగా చెప్పుకొనే రజినీకర్ రెడ్డి కొంతమంది రౌడీలతో కలిసి ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్ట్ 31 అర్ధరాత్రి స్థలానికి సంబంధించిన ప్రహరీతోపాటు ఇంటిని రజినీకర్ రెడ్డి మనుషులే కూల్చివేశారని ఆరోపించారు. 2025 ఫిబ్రవరి 24న సీసీటీవీ కెమెరాలను సైతం చోరీ చేశారన్నారు. మార్చి 18న రజినీకర్ రెడ్డి 15 మందితో వచ్చి ఈ స్థలంలో తిష్ట వేశాడని ఆరోపించారు. దాన్ని అడ్డుకునేందుకు వెళ్లిన రత్న మేరిని దుర్భాషలాడుతూ దాడికి దిగారన్నారు. దీనిపై పోలీసులను ఆశ్రయించగా వారు మాపైనే కేసులు నమోదు చేశారన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో బాధితులనే బెదిరించేలా పోలీసులు, ముఖ్యంగా కాకతీయ యూనివర్సిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ వ్యవహార శైలి ఉందని ధ్వజమెత్తారు. నిజానికి 2025 మార్చి 18న కొంతమంది గుంపుగా వచ్చి సదరు స్థలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటంతో సీఐ రవికుమారికి ఫోన్ చేయగా ఓ మహిళతో 100కు డయల్ చేయిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ చెప్పారన్నారు. తీరా స్థలానికి వెళ్లి 100కు డయల్ చేస్తే నా కూతురు D.రత్న మేరి మీదనే ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేమని అడిగితే సదరు స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన రెవెన్యూ ఇన్ స్పెక్టర్ పై సదరు మహిళ దాడి చేసి, దుర్భాషలాడారని కంప్లైంట్ పెట్టారని కన్నీటి పర్యంతమయ్యారు. అక్కడితో ఆగకుండా ఆ స్థలాన్ని వదిలేసి వరంగల్ ఖాళీ చేయకపోతే రత్న మేరి మీద రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని సీఐ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ వ్యవహారంలో తమకు న్యాయం చేయాలని రాష్ట్రపతి, జాతీయ మహిళా కమిషన్, రాష్ట్ర మహిళా కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ కి ఫిర్యాదు చేశామన్నారు. సీఐతోపాటు ఎమ్మెల్యే మనుషులతో తమకు ప్రాణహాని ఉందని హెచ్చరించారు. అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించడంతోపాటు మా భూమిని కాపాడాలని కోరారు.



# అగ్నిప్రమాదాలపై అవగాహన

## టీటీడీసీలో ప్రత్యేక శిక్షణ

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** వరంగల్ ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణలో భాగంగా శుక్రవారం హసన్ పర్తి లోని టీటీడీసీ ట్రైనింగ్ సెంటర్ లో వాలంటీర్లకు అగ్ని ప్రమాదాలు, విపత్తులు సంభవించినపుడు చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. చేతులకు, శరీరానికి గాయాలు కాకుండా తీకుసోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలను వివరించారు. జిల్లా అగ్నిమాపక అధికారి ఫైర్ రింగ్ లోని వివిధ భాగాలను ప్రదర్శించి వాటిపై వాలంటీర్లకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఆర్పే పద్ధతిని ప్రాక్టికల్ గా వాలంటీర్లతో చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి గోవిందరాజన్, అగ్నిమాపక శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ముత్యాలమ్మ ఆలయంలో సీతారామ కల్యాణం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 36వ డివిజన్ పుప్పాల గుట్టలో శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో 6వ తేదీ ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సామాజికవేత్త, సుస్మిత గార్డెన్ యజమాని, ఆలయ అధ్యక్షులు ఎల్.శ్రీనివాస్ ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై రాములోరి కల్యాణాన్ని విజయవంతంగా నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

# సభ సక్సెస్ చేయాలి

- ఓరుగల్లులో లక్షలాది మందితో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు
- ఏప్రిల్ 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో బహిరంగ సభ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉద్యమాల పురిటిగడ్డ ఓరుగల్లులోనే భారత రాష్ట్ర సమితి పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించేందుకు పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పోచంపల్లి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 25 ఏండ్ల పాటు ప్రజల ఆకాంక్ష మేరకు బీఆర్ఎస్ పార్టీ పని చేసిందని గుర్తు చేశారు. 14 ఏండ్ల పాటు ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమం చేయగా, 10 ఏండ్ల పాటు కేసీఆర్ నేతృత్వంలో నూతనంగా ఏర్పడిన తెలంగాణను దేశంలోనే నెంబర్ 1 గా నిలిపారన్నారు. దేశాన్ని తెలంగాణ వైపు చూసేలా చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఏప్రిల్ 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సాకారం చేసింది టీఆర్ఎస్, బీఆర్ఎస్ పార్టీ అన్నారు. ఒకే ఒక్కడిగా మొదలైన కేసీఆర్ తెలంగాణ కోసం తెగించి కొట్లాడారన్నారు. త్యాగాలు పోరాటాల ద్వారా తెలంగాణను సాధించిన నేత కేసీఆర్ అన్నారు. స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం అంతా తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని వారి అభీష్టం మేరకు పని చేశారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 25 ఏండ్ల సభ నిర్వహించేందుకు నిర్ణయించిన కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో 1,200 ఎకరాల్లో సభ నిర్వహించేందుకు స్వచ్ఛందంగా రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, వారి కృతజ్ఞతలు తెలిపారు. సభకు వచ్చే ప్రజలందరికీ తాగునీరు, మజ్జిగ, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. సభ నిర్వహణకు దరఖాస్తు చేశామన్నారు. మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు మాట్లాడుతూ.. 25 ఏండ్ల సభ నిర్వహించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాన్నారు. రాష్ట్రం నుంచి వచ్చే ప్రజలందరికి అసౌకర్యం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. వాలంటీర్లను ఇప్పటికే తీసుకోవడం జరిగిందన్నారు. వాహనాలు, ఇతర పార్కింగ్ స్థలాలను గుర్తించడం జరిగిందన్నారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసంమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. 25 ఎండ్లు తెలంగాణ కోసం, తెలంగాణ ప్రజల కోసమే పని చేసిన పార్టీ మాది అన్నారు. మా నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. మరో 25 ఏండ్ల కోసం మార్గనిర్దేశం చేసేందుకు సభ పెడుతున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు నడిచే పార్టీ బీఆర్ఎస్ ఒక్కటే అన్నారు. పార్టీ 25 ఏండ్ల పండుగను అందరం కలిసి విజయవంతం చేద్దామన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయయ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని, కేసీఆర్ లక్ష్యం తెలంగాణ, సాధించిన తెలంగాణ అభివృద్ధి పథంలో నిలిపిన నేత కేసీఆర్ అని కొనియాడారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com